www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024






# అంజనీ పుత్రుడికి కీర్తి కిరీటంలో పద్మాలు



# అంజనీ పుత్రుడికి కీర్తి కిరీటంలో పద్మాలు



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి సహా 132 మందికి పద్మ అవార్డులు ప్రదానం చేసినట్లు ప్రభుత్వం గురువారం నాడు, అనగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించింది. నటుడిగానే కాకుండా ప్రజాబాహుళ్యంలో అసాధారణమైన, విశిష్ట సేవలకు ప్రదానం చేసిన రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌తో మెగాస్టార్ సత్కారం అందుకున్నారు. దీంతో పద్మవిభూషణుడిగా, పద్మభూషణుడిగా దేశంలోనే అరుదైన గౌరవం అందుకున్న మహనీయుడిగా చిరు రికార్డులకెక్కారు. చిరంజీవి కీర్తి కిరీటంలో ఇతర పురస్కారాల వివరాలను పరిశీలిస్తే.. భారతీయ సినిమాకి చేసిన కృాషికి, చిరంజీవి మూడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నంది అవార్డులు, రఘుపతి వెంకయ్య అవార్డు (2016), తొమ్మిది ఫిల్మ్‌ఫేర్ అవార్డు(సౌత్)లను గెలుచుకున్నారు.

2006లో భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలకు గానూ భారతదేశ మూడవ–అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌తో సత్కరించారు. అలాగే ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్‌తో సత్కారం అందుకున్నారు. అతనికి లక్కీ ఛాన్స్ ఈ సంవత్సరం చిరంజీవితో పాటు, నటి వైజయంతిమాల బాలిని కూడా 2024 పద్మ విభూషణ్ వరించింది. దేవదాస్, నయా దౌర్, ఆశా, సాధన, జుమ్నా, సంగం, జ్యువెల్ థీఫ్, గుంగా సహా 1950లు 1960ల నుండి అనేక చిత్రాలలో నటించిన భారతీయ సినిమా అత్యుత్తమ నటులలో ఆమె ఒకరు. చిరంజీవి ప్రస్థానం: చిరంజీవి (కొణిదెల శివ శంకర వర ప్రసాద్) ఆగస్టు 1955లో ఆంధ్ర ప్రదేశ్ గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి కొణిదెల వెంకటరావు కానిస్టేబుల్. వృాఎత్తిరీత్యా క్రమం తప్పకుండా బదిలీలు ఉన్నందున చిరంజీవి తన చిన్నతనంలో ఎక్కువ భాగం తన స్వగ్రామంలో తన తాతలతో గడిపాడు. చిరు తన పాఠశాల రోజుల నుండి నటనపై ఆసక్తిని కలిగి ఉన్నారు. గ్రాడ్యుయేషన్ తర్వాత నాటి మద్రాసుకు వెళ్లి మద్రాస్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్లో చేరారు. డైరెక్టర్ ని రిస్క్ లో పడేసిందా..! చిరంజీవి 1978లో పునాదిరాళ్లు సినిమాతో నటుడిగా అరంగేట్రం చేశారు. అయినప్పటికీ, అతను 1997లో సింధూరంతో తన ప్రధాన పురోగతిని పొందాడు. దాదాపు నాలుగు దశాబ్దాల కెరీర్లో చిరంజీవి తెలుగు, హిందీ, తమిళం, కన్నడ సహా పలు భాషల్లో 155కి పైగా చిత్రాలలో నటించారు. మంత్రిగారి వియ్యంకుడు, రుద్ర వీణ, ఇంద్ర, ఠాగూర్, స్వయం కృాషి, ఆపద్బాంధవుడు, ఘరానా మొగుడు, గ్యాంగ్ లీడర్, స్టాలిన్, గాడ్ ఫాదర్, వాల్తేరు వీరయ్య వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించారు. సైరా నరసింహా రెడ్డి లాంటి పాన్ ఇండియా సినిమాలోను మెగాస్టార్ నటించారు. హిందీలో ది జెంటిల్మేన్ రీమేక్ లోను చిరు నటించిన సంగతి తెలిసిందే. యువన్కి ఓదార్పు.. చిరంజీవి 22 ఏళ్ల తర్వాత మళ్లీ కన్నడ సినీపరిశ్రమలోకి వెళుతున్నారు. కన్నడ నటుడు దర్శన్ దర్శకుడు ప్రేమ్తో ఓ చిత్రం కోసం పని చేస్తున్నాడు. ఈ సంవత్సరం జూన్లో చిత్రీకరణ ప్రారంభం కానుంది. చిరంజీవి ఈ చిత్రంలో కీలకమైన అతిధి పాత్రలో నటించే అవకాశం ఉంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

## పద్మ పురస్కారాలు తెలంగాణతో పోలిస్తే ఆంధ్ర వెనకే

గణతంత్ర దినోత్సవ వేళ.. పద్మపురస్కారాల్ని కేంద్రం ప్రకటించటం తెలిసిందే. మోడీ ప్రధానమంత్రి అయ్యాక.. ఆయన హయాంలో చోటు చేసుకున్న మార్పు.. ఎక్కడో మారుమూల.. తాము నమ్మిన రంగాల్లో అత్యున్నత సేవలు అందించే వారిని వెతికి పట్టుకొని.. గుర్తించి పద్మ పురస్కారాల్ని అందించే సంప్రదయానికి తెర తీశారు. పెద్దగా ప్రచారం పొందని వారికి పద్మ పురస్కారాలతో సత్కరించే మంచి విధానాన్ని ఈసారి కొనసాగించినట్లుగా చెప్పాలి. ఈ క్రమంలో ఈసారీ పద్మ పురస్కారాల జాబితా విడుదలైనంతనే.. చాలామందికి తెలియని కొత్త పేర్లు కనిపించటం కనిపించాయి. పద్మ పురస్కారాల ప్రకటన నేపథ్యంలో ఒక పోలిక తెర మీదకు వచ్చింది. ఇప్పటివరకు వెల్లడైన పద్మ పురస్కారాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రానికి ఎక్కువగా లభించాయన్న విషయానికి వెళితే.. ఆసక్తికర కోణం కనిపిస్తుంది. పద్మ పురస్కారాల్లో ఏపీతో పోలిస్తే తెలంగాణ ఎంతో ముందు ఉండటం గమనార్హం. ఈ ఏడాది ఏపీకి రెండు పద్మవిభూషణ్ లతో పాటు ఒక పద్మ శ్రీ లభించాయి. అదే సమయంలో తెలంగాణకు ఐదు పద్మశ్రీలు లభించాయి. ఇందులో కళా రంగానిక చెందిన ఎ.వేలు, ఆనందా చారి, దాసరి కొండప్ప, గడ్డం సమ్మయ్య, సాహిత్యం–విద్యా రంగం నుంచి కేతావత్ సోమ్ లాల్, కూరెళ్ల విఠలాచార్యలు ఉన్నారు. తాజాగా ప్రకటించిన పద్మ పురస్కారాల్ని లెక్కలోకి తీసుకుంటే.. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన 103 మందికి పద్మ పురస్కారాలు రాగా.. తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 168 మంది ఉండటం విశేషం. తాజా అవార్డులతో కలిపి ఏపీకి చెందిన 8 మందికి పద్మవిభూషణ్.. 25 మందికి పద్మభూషణ్.. 70 మందికి పద్మశ్రీలు లభించాయి. తెలంగాణ విషయానికి వస్తే 14 మందికి పద్మవిభూషణ్.. 34 మందికి పద్మభూషణ్ .. 120 మందికి పద్మశ్రీలు లభించాయి. మిగిలిన విషయాల్లో ఎలా ఉన్నా.. పద్మ పురస్కారాల్లో మాత్రం ఏపీతో పోల్చినప్పుడు తెలంగాణ అందుకోనంత ఎత్తులో ఉందని మాత్రం చెప్పక తప్పదు.

## పద్మవిభూషణ్ చిరు నన్ను తీర్చి దిద్దారన్న చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తండ్రి, మెగా స్టార్ చిరంజీవికి ప్రతిష్టాత్మక పద్మవిభూషణ్ అవార్డును ప్రదానం చేసినందుకు సోషల్ మీడియాలో హృాఎదయపూర్వక సందేశాన్ని షేర్ చేసారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఒక ఐకాన్ అయిన మెగా స్టార్ చిరంజీవి సినిమా, కళలకు చేసిన విశేష సేవలకుగాను ఈ గౌరవం పొందారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, హిందీ సహా బహు భాషలలో 156 పైగా చిత్రాలలో నటించిన ఆయన అత్యంత విజయవంతమైన గౌరవనీయమైన కెరీర్ ని సాగించారు. ఇది చిరుకు రెండవ పద్మ అవార్డు. 2006లో పద్మ భూషణ్ అందుకున్న చిరంజీవి ఇప్పుడు పద్మవిభూషణ్ పురస్కారం దక్కించుకున్నారు. వినోద ప్రపంచంలో విశిష్ట వ్యక్తిగా అతడి హోదాను ఈ పురస్కారం మరింత పటిష్టం చేసింది. తన తండ్రి సాధించిన ఘనతను చూసి గర్విస్తున్న రామ్ చరణ్ ట్విట్టర్ వేదికగా తన అభినందనలు తెలిపాడు. ఒక ట్వీట్లో "ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్ అందుకున్నందునకి అభినందనలు



భారతీయ సినిమా, ఈ సమాజానికి మీ సహకారం.. నన్ను తీర్చిదిద్ది అసంఖ్యాక అభిమానులను ప్రేరేపించడంలో కీలక పాత్ర పోషించింది. మీరు ఈ గొప్ప దేశానికి నిష్కళంకమైన పౌరులు.. ఈ గౌరవం గుర్తింపునకు కారణమైన భారత ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోదీజీకి చాలా కృాతజ్ఞతలు" అని అన్నారు. మద్ధతునిచ్చిన అభిమానులు శ్రేయోభిలాషులందరికీ బిగ్ షౌటింగ్. ఇదిగో మీకు దక్కిన గౌరవం మెగా స్టార్ పద్మవిభూషణ్ పద్మవిభూషణ్ చిరంజీవి.. అని హ్యాష్ ట్యాగుల్ని జోడించారు. భారతదేశంలోని అత్యున్నత పౌర గౌరవాలలో ఒకటైన పద్మవిభూషణ్, కళలు, సాహిత్యం, క్రీడలు, ప్రజా సేవ సహా వివిధ రంగాలలో వారి అసాధారణ సేవలకుగాను వ్యక్తులను గుర్తింపును కల్పి స్తుంది. మెగాస్టార్ చిరంజీవి అసాధారణ ప్రయాణాన్ని, అత్యుత్తమ విజయాలను ప్రశంసించడానికి మొత్తం సినీ సోదరులు అభిమానులు ఉత్సాహంగా ఓ వేదికకు చేరారు. సామాజిక మాధ్యమాల్లో ఇప్పటికే చిరుకు విషెస్ వెల్లు వెత్తాయి. గర్వించదగిన కొడుకుగా రామ్ చరణ్ ఇప్పుడిలా విషెస్‌తో ఉత్సాహం నింపారు. నాగ్ విషెస్.. చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు వచ్చిన తర్వాత నాగార్జున అభినందించారు. ఈ సంవత్సరం పద్మవిభూషణ్ లు అందుకున్న ఐదుగురిలో చిరంజీవి ఒకరు కాగా, తన స్నేహితుడు నాగార్జున ఎక్స్ ఖాతాలో ఇలా రాసారు. "ప్రియమైన కి చాలా అభినందనలు. పద్మవిభూషణ్‌తో సత్కారానికి నిన్ను చూసి గర్విస్తున్నాను.. నీ స్నేహితునిగా ఉన్నందుకు గౌరవం!! పద్మ అవార్డ్స్ 2024" అని రాసారు. చిరంజీవి కోసం హృాఎదయపూర్వక నోట్సు రాసిన వారిలో అల్లు అర్జున్ కూడా ఉన్నారు.

## అన్నయ్య అవార్డుపై తమ్ముడు ఏమంటున్నాడు?

మెగాస్టార్ చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మెగా అభిమానుల ఆనందానికి అవదుల్లేవ్. ఇప్పటికే పద్మభూషణ్ అవార్డు అందుకున్న చిరంజీవి ఖాతాలో తాజాగా పద్మవిభూషణ్ కూడా చేరడంతో సోషల్ మీడియా వేదికగా అభిమానులంతా విషెస్‌తో హోరెత్తిస్తున్నారు. ఇక మెగా ఫ్యామిలీ సంతోషానికైతే ఆకాశమే హద్దు. రాత నుంచి ఆ కుటుంబం సహా అభిమానులంతా ఎంతో గర్విస్తున్నారు. మరి తమ్ముడు..జనసేన అధి నేత పవన్ కళ్యాణ్ అన్నయ్యకొచ్చిన అవార్డుపై ఏమంటున్నారో ఆయన మాటల్లోనే తెలుసుకుందాం. 'భారత చలన చిత్రసీమలో తనదైన ప్రత్యేక స్థానాన్ని స్వయంకృాషితో సాధించుకున్న అన్నయ్య చిరంజీ వికి పద్మవిభూషణ్ పురస్కారం వరించడం ఎనలేని సంతోషాన్ని కలిగించిందన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. 'నటనలోకి ఎంతో తపనతో అడుగుపెట్టిన అన్నయ్య తనకు వచ్చిన ప్రతి పాత్రను.. చిత్రాన్నీ మనసుపెట్టి చేశారని.. కాబట్టే ప్రేక్షక హృాఎదయాలను గెలుచుకున్నారు. అగ్రశ్రేణి కథానాయకుడిగా చిరంజీవి సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. సామాజిక సేవా రంగంలో అన్నయ్య చిరంజీవి చేస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలిచాయి. పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపికైన శుభ సందర్భంగా అన్నయ్యకి హృాఎదయపూర్వక అభినందనలు' అని అన్నారు. చిరంజీవి ఇప్పటికే రాష్ట్ర..జాతీయ స్థాయిలో పలు అవార్డులు అందుకున్న సంగతి తెలిసిందే. ఆయన సేవల్ని గుర్తించి రెండు రకాల ప్రభుత్వాలు అవార్డులతో సత్కరించాయి. తాజాగా దేశంలోనే అత్యున్నత రెండవ పురస్కారం కూడా తీసుకోవడంతో ఇక ఆయన ఖాతాలో చేరాల్సింది భారతరత్న ఒక్కటే. ఇప్పటి కే స్వర్గీయ నందమూరి తారకరామారావుకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే.

## అర్ధరాత్రి ప్రకటనతో ఉలిక్కి పడ్డ చిరంజీవి

రెండవ పద్మ పురస్కారం చూసి ఉక్కిరిబిక్కిరి అయిపోయానని టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి అన్నారు తెలుగు మాట్లాడే రాష్ట్రాల నుండి పద్మ విభూషణ్ , పద్మశ్రీ అవార్డులు పొందిన ఎనిమిది మందిలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి చిరు ఒకరు. గత అర్ధరాత్రి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డును ప్రకటించడంపై కొణిదెల

మిగతా 3వ పేజీలో...

2వ పేజీ తరువాయి...

చిరంజీవి ఆనందంతో కూడిన ఉద్వేగాన్ని ప్రదర్శించారు. కేంద్రం నుంచి ఈ ప్రకటన తనను ఎంతగా ఉక్కిరిబిక్కిరి చేసిందో తాజా వీడియో వెల్లడిస్తోంది. (గతంలో ట్విట్టర్)లో ఒక నిమిషం 17 సెకన్ల వీడియో సందేశంలో మెగాస్టార్ ఇలా వ్యాఖ్యానించారు. "ఇది ప్రేక్షకులు, స్నేహితులు, బ్లడ్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ నుంచి బేషరతు ప్రేమ మాత్రమే. నేను ఈ జీవితానికి ఈ క్షణం మీకు రుణపడి ఉన్నాను" అని అన్నారు. సాధ్యమైన మార్గాల్లో తన కృతజ్ఞతా భావాన్ని తెలియజేయడానికి తాను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తానని పేర్కొన్న చిరంజీవి, ఏదీ ఎప్పటికీ సరిపోదని అన్నారు. తన కెరీర్లో గత 45 ఏళ్లుగా వెండితెరపై తన సామర్థ్యానికి తగ్గట్టుగా అలరించేందుకు ప్రయత్నించానని చెప్పారు. సంబంధిత సామాజిక, మానవతా కోణాల్లో నిరుపేదలకు సహాయం చేయడానికి తాను ప్రయత్నించానని అన్నారు. చిరంజీవికి పద్మవిభూషణ్ వస్తుందని కొంతకాలంగా మీడియాలో కథనాలొస్తున్న నేపథ్యంలో మెగా స్టార్ సహా మెగా ఫ్యామిలీ ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూసింది. అర్ధరాత్రి వేళ ప్రకటనతో ఆ కుటుంబం ఉలిక్కిపాటుకు గురైంది. అంతేకాదు.. ఈ శుభసందర్భాన్ని మిడ్ నైట్ లోనే మెగా కుటుంబం ఘనంగా సెలబ్రేట్ చేసుకుంది. ఈసారి మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు పేరు కూడా పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపికైంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి పద్మశ్రీ అవార్డు గ్రహీతలలో గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప, ఎ వేలు ఆనంద చారి (కళారంగం). సాహిత్యం విద్యా రంగంలో కేతావత్ సోమ్లాల్ మరియు కూరెళ్ల విట్టలాచార్య విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్కి చెందిన డి.ఉమా మహేశ్వరి కళ (ఆర్ట్)రంగంలో సేవలకు గాను పద్మశ్రీని పొందారు.

## పద్మశ్రీకి కూడా ఆయన అర్హుడు కాదా?

బాలీవుడ్ నటుడు సోనూసూద్ సినీ ప్రస్థానం గురించి చెప్పాల్సిన పనిలేదు. దాదావు రెండున్నర దశాబ్దా లుగా నటుడిగా కొనసాగుతున్నారు. హిందీ..తెలుగు తో పాటు కన్నడ..మలయాళ చిత్రాల్లోనూ నటిస్తు న్నారు. నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును ఏర్పరుచుకున్నారు. ఇదంతా ఆయన వృత్తిగత జీవితమైతే వ్యక్తిగతంగా ఆయన కరోనా ( 2019 కోవిడ్) సమయంలో అందించిన సేవల గురించి మాటల్లో చెప్పలేనిది.

కరోనా సమయంలో దేశంలోనే గొప్ప సేవలందించి తనలో మానవతా దృక్కోణాన్ని తొలిసారి బయటకు తెచ్చారు. ప్రభుత్వాలు సైతం చేయని సహాయాన్ని సోనూసూద్ సొంత డబ్బు సమకూర్చుకుని చేసారు. వలస కార్మికుల విషయంలో ఆయన తీసుకున్న చర్యల గురించి ప్రతీ పౌరుడు ఎంతో గర్వించాడు. సొంతంగా వివిధ రాష్ట్రాలకు బస్సులు వేసి వలస కార్మికుల్ని తమ సొంత రాష్ట్రాలకు తరలించిన ఒకే ఒక్కడు సోను సూద్.

ఇలా సేవలు అందించడంలో అప్పట్లో సోనూసూద్ పై రాజకీయ కోణం కూడా ఉందనే విమర్శలు అధికార పక్షం తెరపైకి తెచ్చే ప్రయత్నం చేసింది. ఇందులో వాస్తవం ఎంతో తెలియదు గానీ..సోను సూద్ మాత్రం ఆయన చేసిన సేవలు మాత్రం చిరస్మరణీయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రకృతి విపత్తుల సమయంలో ఆయన చూపిన చొరవ పట్ల అంతా హర్షించారు.

ఇప్పటికీ ఆయన సేవలు నిర్విరామంగా కొన సాగుతున్నాయి. సొంతంగా చారిటీ ట్రస్టుల్ని ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు.

వ్యక్తిగతంగా సహాయం అనే మాట ఆయ దృష్టికి చేరిందంటే తప్పకుండా సహాయం చేస్తారు. మరి అలాం టి గొప్ప వ్యక్తి పద్మ శ్రీ ప్రాథమిక అవార్డుకి కూడా అనర్హుడా? అంటే అవుననే అనాలి. తాజాగా కేంద్ర ప్రభు త్వం పద్మ అవార్డుల్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024కి గానూ భారత ప్రభుత్వం మొత్తం 110 మంది కి పద్మ శ్రీలను ప్రకటించిన సంగతి తెలిసిందే. వివిధ రంగాలైన కళలు, విద్య, పరిశ్రమలు, సాహిత్యం, శాస్త్రం, క్రీడలు, సామాజిక సేవ, మొదలగు వాటిలో సేవ చేసిన వారికి ఈ అవార్డులు ప్రకటించారు. అయితే మరోసారి సోనూసూద్ కి ఈ విషయంలో నిరాశే ఎదురైంది.

ఆయన సేవల్ని గుర్తించి ఈ ఏడాది కనీసం పద్మ శ్రీతోనైనా ప్రభుత్వం సత్కరిస్తుందని ఆయన అభిమా నులు సహా చాలా మంది ప్రేక్షకులు భావించారు. కానీ మరోసారి నిరాశ తప్పలేదు. సోషల్ మీడియా వేదికగా అభిమానులు నిరుత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక అవార్డుకు కూడా సోనూసూద్ అన ర్హుడా? అంటూ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. సోనూసూద్ కోవిడ్ సేవల్ని ప్రభుత్వం గుర్తించలేదంటూ అభిమానులు మండిపడుతున్నారు.



అసాధారణ ప్రయాణాన్ని, అత్యుత్తమ విజయాలను ప్రశంసించడానికి మొత్తం సినీ సోదరులు అభిమానులు ఉత్సాహంగా ఓ వేదికకు చేరారు. సావాజిక

## పద్మవిభూషణ్ చిరు నన్ను తీర్చి దిద్దారన్న చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తండ్రి, మెగా స్టార్ చిరంజీవికి ప్రతిష్టాత్మక పద్మవిభూషణ్ అవార్డును ప్రదానం చేసినందుకు సోషల్ మీడియాలో హృదయపూర్వక సందేశాన్ని షేర్ చేసారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఒక ఐకాన్ అయిన మెగా స్టార్ చిరంజీవి సినిమా, కళలకు చేసిన విశేష సేవలకు గాను ఈ గౌరవం పొందారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, హిందీ సహా బహు భాషలలో 156 పైగా చిత్రాలలో నటించిన ఆయన అత్యంత విజయవంతమైన గౌరవనీయమైన కెరీర్ ని సాగించారు. ఇది చిరుకు రెండవ పద్మ అవార్డు. 2006లో పద్మ భూషణ్ అందుకున్న చిరంజీవి ఇప్పుడు పద్మవిభూషణ్ పురస్కారం దక్కించుకున్నారు. వినోద ప్రపంచంలో విశిష్ట వ్యక్తిగా అతడి హోదాను ఈ పురస్కారం మరింత పటిష్టం చేసింది. తన తండ్రి సాధించిన ఘనతను చూసి గర్విస్తున్న రామ్ చరణ్ ట్విట్టర్ వేదికగా తన అభినందనలు తెలిపాడు. ఒక ట్వీట్లో "ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్ అందుకున్నందున కి అభినందనలు! భారతీయ సినిమా, ఈ సమాజానికి మీ సహకారం.. నన్ను తీర్చిదిద్ది అసంఖ్యాక అభిమానులను ప్రేరేపించడంలో కీలక పాత్ర పోషించింది. మీరు ఈ గొప్ప దేశానికి నిష్కళంకమైన పౌరులు..ఈ గౌరవం గుర్తింపునకు కారణమైన భారత ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోదీజీకి చాలా కృతజ్ఞతలు" అని అన్నారు. మద్దతునిచ్చిన అభిమానులు శ్రేయోభిలాషులందరికీ బిగ్ షౌటింగ్. ఇదిగో మీకు దక్కిన గౌరవం మెగాస్టార్ పద్మవిభూషణ్ పద్మవిభూషణ్ చిరంజీవి.. అని హ్యాష్ ట్యాగుల్ని జోడించారు. భారతదేశంలోని అత్యున్నత పౌర గౌరవాలలో ఒకటైన పద్మవిభూషణ్, కళలు, సాహిత్యం, క్రీడలు, ప్రజా సేవ సహా వివిధ రంగాలలో వారి అసాధారణ సేవలకుగాను వ్యక్తులను గుర్తింపును కల్పిస్తుంది. మెగా స్టార్ చిరంజీవి మాధ్యమాల్లో ఇప్పటికే చిరుకు విషెస్ వెల్లువెత్తాయి. గర్వించదగిన కొడుకుగా రామ్ చరణ్ ఇప్పుడిలా విషెస్ తో ఉత్సాహం నింపారు. నాగ్ విషెస్.. చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు వచ్చిన తర్వాత నాగార్జున అభినందించారు. ఈ సంవత్సరం పద్మవిభూషణ్ లు అందుకున్న ఐదుగురిలో చిరంజీవి ఒకరు కాగా, తన స్నేహితుడు నాగార్జున ఎక్స్ ఖాతాలో ఇలా రాసారు. "ప్రియమైన కి చాలా అభినందనలు. పద్మవిభూషణ్తో సత్కారానికి నిన్ను చూసి గర్విస్తున్నాను.. నీ స్నేహితునిగా ఉన్నందుకు గౌరవం!! పద్మ అవార్డు 2024" అని రాసారు. చిరంజీవి కోసం హృదయపూర్వక నోట్సు రాసిన వారిలో అల్లు అర్జున్ కూడా ఉన్నారు. అల్లు అర్జున్ తన (గతంలో ట్విట్టర్) హ్యాండిల్లో చిరంజీవి స్విచ్చు షేర్ చేసారు. ఈ మహత్తర ఫీట్పై తెలుగు మెగాస్టార్కు శుభాకాంక్షలు తెలువుతూ నోట్తో పాటు. అందులో, "పద్మ విభూషణ్ తో గౌరవం అందుకున్నందుకు మా మెగాస్టార్ గారికి అభినందనలు. కుటుంబానికి, అభిమానులకు తెలుగు ప్రజలకు ఎంతో గౌరవం. ఈ విజయంతో నేను చాలా ఉల్లాసంగా ఉన్నాను. ఇది గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. మా అందరినీ చాలా గర్వించేలా చేసినందుకు ధన్యవాదాలు" అని అన్నారు.

## మెగా హీరోలు అవార్డులల్లో వీళ్ళకు వీళ్ళే పోటి?

మెగా ఫ్యామిలీకి 2023 అత్యంత కలిసొచ్చిన సంవత్సరం. గడిచిన ఏడాదిలో మెగా కుటుంబం ఎన్నో శుభవార్తలను అభిమానులకు చేరవేసింది. వీటిలో చరణ్ నటించిన ఆర్.ఆర్.ఆర్ కి ఆస్కార్ దక్కడం ఒకటి అనుకుంటే, అదే ఏడాదిలో 'పుష్ప'లో అల్లు అర్జున్ నటనకుగాను ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డ్ దక్కడం ఒక చరిత్ర. వందేళ్లు పైబడిన భారతీయ సినిమా చరిత్రలో, 90ఏళ్లు పైబడిన తెలుగు సినీ హిస్టరీలో ఇవి రెండూ చాలా కొత్త విషయాలు.



ఆర్.ఆర్.ఆర్ నాటు నాటు గీతం ఒరిజినల్ స్కోర్ కేటగిరీలో ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. ఈ పాటలో అద్భుతంగా నర్తించిన రామ్ చరణ్, ఎన్టీఆర్ లకు గొప్ప గుర్తింపు లభించింది. ఇక పుష్పరాజ్ గా బన్ని అసమాన నట ప్రతిభను గుర్తించిన కేంద్రం జాతీయ ఉత్తమ నటుడిగా ప్రకటించడం మరో సెన్సేషన్.

ఈ రెండు గొప్ప పురస్కారాల తర్వాత ఇప్పుడు మెగా కుటుంబంలోకి మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం వచ్చి చేరింది. మెగాస్టార్ చిరంజీవిని పద్మవిభూషణ్ పురస్కారంతో కేంద్రం గౌరవించిందన్న ప్రకటనతో 2024 కూడా మెగా కుటుంబానికి ప్రత్యేకంగా మారింది. 2016 లో పద్మభూషణ్ గౌరవాన్ని అందుకున్న చిరు ఎనిమిదేళ్లకు పద్మవిభూషణుడు అయ్యారు. ఇది నిజంగా రేర్ ఫీట్. ఈ గొప్ప గౌరవం కేవలం తాము ఎంచుకున్న రంగంలో రాణించడమే గాక, సమాజం పట్ల గొప్ప నిబద్ధత, సేవాగుణం ప్రదర్శించే ఉత్తమ వ్యక్తులకు మాత్రమే ఈ పురస్కారం దక్కుతుంది. వరుసగా మెగా హీరోలు అత్యున్నత పురస్కారాలను అందుకుంటూ వీళ్లలో వీళ్లే పోటీపడడం చర్చనీయాంశంగా మారింది.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024

# రామోజీ ఫిలిం సిటీకి దెబ్బ పడుతుందా?

**ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ప్రతిపాదిత ఫిలింస్టూడియో హైదరాబాద్ రామోజీ ఫిలింసిటీ (ఆర్.ఎఫ్.సి)కి ఊహించని చిక్కులు కొని తేనుందా? ఆర్.ఎఫ్.సికి మునుముందు డిమాండ్ తగ్గనుందా? అంటే అవుననే కొందరు సందేహిస్తున్నారు. ఆర్.ఎఫ్.సిని కొట్టేలా యుపి-నోయిడాలో అత్యంత భారీ ఫిలిం స్టూడియోని అధునాతన సాంకేతికతతో నిర్మించేందుకు సన్నాహకాలు సాగుతుండగా ప్రధానంగా ఈ చర్చ తెరపైకొస్తోంది. అయితే నోయిడా ఫిలింసిటీ నిర్మాణం పూర్తవాలంటే దానికి దశాబ్దంపైగానే పడుతుందని కూడా ఒక అంచనా. అంటే ఇప్పట్లో రామోజీ ఫిలింసిటీకి వచ్చిన డోఖా ఏమీ ఉండదు. అలాగే ఆల్టర్నేట్ గా వేరొక పెద్ద ఫిలింసిటీ అందుబాటులోకి వస్తే, దాని ప్రభావం ఇతర స్టూడియోలపై పూర్తిగా ఉంటుందని కూడా చెప్పలేం. అయితే రామోజీ ఫిలింసిటీ ఏవిధంగా ప్రసిద్ధి చెందింది.. ఇక్కడ ఉన్న సౌకర్యాలు ఏమిటి అన్నది ఒకసారి పరిశీలించాలి.**

టాలీవుడ్ కి మరో రాజమౌళి రామోజీ ఫిల్మ్ సిటీ ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన ఫిలింసిటీ. హైదరాబాద్- అబ్దుల్లాపూర్మెట్లో ఈ ఫిల్మ్ స్టూడియో ఉంది. 1,666 ఎకరాల(674 హెక్టార్లు) స్థలంలో ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఫిల్మ్ స్టూడియో కాంప్లెక్స్.. గిన్నిస్ వరల్డ్ రికార్డ్సు లోను చేరింది. దీనిని 1996లో తెలుగు మీడియా టైకూన్ రామోజీరావు స్థాపించారు. ప్రపంచవిఖ్యాత ది గార్డియన్ రామోజీ ఫిల్మ్ సిటీని 'నగరం లోపల నగరం'గా అభివర్ణించింది అంటే ఎంతటి కీర్తినార్జించిందో అర్థం చేసుకోవాలి. ఇక ఈ ఫిలింసిటీలో కేవలం సౌత్ సినిమాలు మాత్రమే కాదు, హిందీ-తెలుగు-తమిళం-కన్నడం-భోజ్పురి, ఆంగ్లం సహా చాలా భాషల చిత్రాలు తెరకెక్కుతాయి. రామోజీ ఫిల్మ్ సిటీ వినోద ఉద్యానవనం సహా సహజసిద్ధమైన, అలాగే కృాఎత్రిమ ఆకర్షణలను కలిగి ఉన్న ప్రత్యేక టూరిస్ట్ స్పాట్. ఇది పాపులర్ పర్యాటక వినోద కేంద్రం. ప్రతి సంవత్సరం సుమారు 1.5 మిలియన్ల మంది పర్యాటకులు ఈ ప్రదేశాన్ని సందర్శిస్తారు. హాలీవుడ్ తరహాలో భారీ స్టూడియోను నిర్మించాలని భావించిన ఫిలింసిటీ అధినేత, ప్రముఖ నిర్మాత రామోజీ రావు ఆలోచనలే ఈ ఫిల్మ్ సిటీ. భూమిని సేకరించినప్పుడు అతడు కాంప్లెక్స్ రూపకల్పనకు ఆర్ట్ డైరెక్టర్ నితీష్ రాయ్తో ఒప్పందంపై సంతకం చేశాడు. ఎగ్జిక్యూటివ్ ప్రకారం, బిల్డర్లు ఆ సమయంలో అరణ్యాలు పర్వత భూభాగాలతో కూడిన భూమిని చెక్కుచెదరకుండా, ఒక చెట్టు లేదా పర్వతాన్ని కానీ తొలగించకుండా అలాగే ఉంచారు. ఇది 1996లో హైదరాబాద్లోని అబ్దుల్లాపూర్మెట్లోని నగర శివార్లలో దీనిని నిర్మించారు. మా నాన్నకు పెళ్లి (1997) స్టూడియోలో చిత్రీకరించిన మొదటి చిత్రం. స్టూడియోలో అడవులు, తోటలు, హోటళ్లు, రైల్వే స్టేషన్, విమానాశ్రయం, అపార్ట్మెంట్ బ్లాక్లు, భవనాలు, వరాఫ్ల మొదలైన సెట్లు ఉన్నాయి. ఏ సమయంలోనైనా ఒకేసారి పదుల సంఖ్యలో చిత్ర యూనిట్లు ఇక్కడ షూటింగ్ చేసుకున్నా ఇబ్బంది లేకుండా వారి కోసం సెంట్రల్ కిచెన్ అందుబాటులో ఉంది. ఫిల్మ్ సిటీలో 6 హోటళ్లు, 47 సౌండ్ స్టేజ్లు రైల్వే స్టేషన్ల నుండి దేవాల యాల వరకు శాశ్వత సెట్లు కూడా ఉన్నాయి. ఫిల్మ్ సిటీలో దాదాపు 1200 మంది ఉద్యోగులు 8000 మంది ఏజెంట్లు ఉన్నారు. ఫిల్మ్ సిటీ వివిధ భారతీయ భాషలలో సంవత్సరానికి 400-500 చిత్రాలను నిర్వహిస్తుంది. రామోజీ ఫిల్మ్ సిటీ లోపల ప్రయాణించడానికి పాతకాలపు బస్సులు - కోచ్ అందుబాటులో ఉన్నాయి. ఈషా కాదు.. ఆ బిగ్ బాస్ బ్యూటీనే ప్రజలు సినిమా సెట్లు, థీమ్ పార్కులు, వినోదపరమైన సవారీలు మొదలైనవాటిని సందర్శించవచ్చు. ఫిల్మ్ సిటీలో బాహుబలి: ది బిగినింగ్ (2015) - బాహుబలి 2: ది కన్క్లూజన్ (2017) చిత్రాలకు ఉపయోగించిన సెట్ కూడా ఉంది. ఇరు చిత్రాలలో ఉపయోగించిన అన్ని విగ్రహాలు, వస్తువులు ఇక్కడ చూడవచ్చు. ప్రతి సంవత్సరం సుమారు 1.5 మిలియన్ల మంది పర్యాటకులు ఈ ప్రదేశాన్ని సందర్శిస్తారు. రామోజీ ఫిలింసిటీలో సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి గనుకే ముంబై నుంచి కూడా ఇక్కడికే వచ్చి షూటింగులు చేస్తుంటారు. అయితే బాలీవుడ్ సినిమాలకు యూపి-నోయిడా ఫిలింసిటీలో ప్రాధాన్యత పెరిగేందుకు ఆస్కారం ఉంది. అలాగే నోయిడా ఫిలింసిటీ అదనపు ఫిలింసిటీగా, స్టూడియోగాను అందరికీ ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.




## 1000ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్

బాలీవుడ్ నిర్మాత బోనీ కపూర్ రామోజీ ఫిలింసిటీ తరహాలో భారీ ఫిలింసిటీని నిర్మించనున్నారా? అంటే అవుననే వార్త వెలువడింది. బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్, ప్రముఖ నిర్మాత కేసి బొకాడియా కూడా కాంట్రాక్ట్ కోసం రేసులో నిలవగా అవకాశం బోనీని వరించింది. నోయిడా సమీపంలోని యమునా ఎక్స్ప్రెస్వే వెంబడి 1000 ఎకరాల (మొదటి దశలో 230 ఎకరాలు) భూమిలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో బోనీకపూర్ అతడి భాగస్వాములు భారీ ఫిల్మ్ సిటీని నిర్మించనున్నారు. రియల్ ఎస్టేట్ డెవలపర్ భూటానీ గ్రూప్ మద్దతు ఉన్న బేవ్యూ ప్రాజెక్ట్స్ తో కలిసి నిర్మాత బోనీకపూర్ భారీ ఫిలింసిటీ నిర్మాణానికి బిడ్ ని గెలుచుకున్నారని జాతీయ మీడియా నివేదించింది. ఉత్తరప్రదేశ్ నోయిడాలో ఫిలింసిటీని అభివృాఎద్ధి చేయడానికి బోనీ అతడి భాగస్వాములు కాంట్రాక్ట్ను పొందినట్లు పిటిఐ మంగళవారం కథనం ప్రచురించింది. టాలీవుడ్ కి మరో రాజమౌళి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని యమునా ఎక్స్ప్రెస్వే ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ అథారిటీ (ౄా) మంగళవారం మధ్యాహ్నం ఈ ప్రాజెక్ట్ కోసం ఆర్థిక బిడ్ను ప్రారంభించింది. / బేవ్యూ ప్రాజెక్ట్స్ (బోనీ కపూర్ - భూటానీ గ్రూప్) ఫిల్మ్ సిటీ కోసం అత్యధిక మొత్తంతో బిడ్ సమర్పించిన సంస్థగా యమునా ఎక్స్ప్రెస్వే ప్రాంతంలో అంతర్జాతీయ ఫిల్మ్ సిటీని అభివృాఎద్ధి చేస్తుంది అన్ౄా విడుదల చేసిన సంక్షిప్త ప్రకటన తెలిపింది. ప్రాజెక్ట్ అభివృాఎద్ధి కోసం ఏదైనా భూమిని కేటాయించే ముందు రాయితీదారుని ఎంపికను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాల్సి ఉందని తెలుస్తోంది. బోనీ బేవ్యూ ప్రాజెక్ట్స్ ఎల్.ఎల్.పితో పోటీపడిన వాటిలో సూపర్ క్యాసెట్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (-సిరీస్), సూపర్సోనిక్ టెక్నోబిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ (సినిమా నటుడు అక్షయ్ కుమార్, మడాక్ ఫిల్మ్స సహా ఇతరుల మద్దతు) , 4 లయన్స్ ఫిల్మ్స ప్రైవేట్ లిమిటెడ్ (సినిమా నిర్మాత బొకాడియా, ఇతరుల మద్దతుతో) పోటీ పడ్డాయి. చివరికి బోనీ అండగా నిలిచిన ఎల్.ఎల్.పికే ఫిలింసిటీ కాంట్రాక్ట్ దక్కింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృాఎద్ధి కమిటీ అదనపు ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్ నేతృాఎత్వంలోని కమిటీ ముందు నాలుగు సంస్థలు తమ అభివృాఎద్ధి నమూనా .. సంబంధిత ప్రాజెక్టుల ఇతర వివరాలను గత శనివారం నాడు అందించాయి. జార్చిందంటూ నటిపై అత్త ఫైర్! నోయిడా సమీపంలోని యమునా ఎక్స్ప్రెస్వే వెంబడి 1000 ఎకరాల (మొదటి దశలో 230 ఎకరాలు) భూమిలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఫిల్మ్ సిటీని నిర్మించనున్నారు. గత సంవత్సరం సెప్టెంబరు 30న యెయిడా ప్రాజెక్ట్కు ఆసక్తి ఉన్న ఫిల్మ్ మేకర్స్ నుండి బిడ్లను ఆహ్వానిస్తూ గ్లోబల్ టెండర్ను ఓపెన్ చేసింది. సెక్టార్ 21లో ఫిల్మ్ సిటీని అభివృాఎద్ధి చేయాల్సి ఉంటుందని ప్రకటించింది. బిడ్లను సమర్పించడానికి చివరి తేదీగా 5 జనవరి 2024ని నిర్ణయించింది. ఫేజ్ 1లో, 230 ఎకరాల స్థలంలో ఫిల్మ్ సిటీ ప్రాజెక్ట్ను అభివృాఎద్ధి చేసే బాధ్యతను ఖరారు చేసిన కంపెనీకి అప్పగించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం సెక్టార్ 21లో యెయిడా మొత్తం 1000 ఎకరాల భూమిని కేటాయించింది. ఈషా కాదు.. ఆ బిగ్ బాస్ బ్యూటీనే డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (ౄా) ప్రకారం.. డెవలపర్ సైట్లో డెవలప్మెంట్ ప్రారంభించే ముందు సెక్యూరిటీ డబ్బుగా రూ.144 కోట్లు చెల్లించాలి. కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతికి సంబంధించిన డీపీఆర్ను యూపీ ప్రధాన కార్యదర్శి డీఎస్ మిశ్రా నేతృాఎత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ ఆమోదించింది. జెవార్ ఎయిర్పోర్ట్ ప్రదేశానికి సమీపంలో ఉన్న సెక్టార్ 21లో 1000 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్ను అభివృాఎద్ధి చేయడానికి డెవలపర్కు 90 ఏళ్ల సమయం ఉంటుందని ౄా తెలిపింది.



సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు







## టాప్‌టెన్‌లో ఐదు మనవే...

నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్రైబర్స్ ఎంత మందో తెలుసా? ఇండియాలో ఓటీటీ కంటెంట్ కి గడచిన మూడు నాలుగు సంవత్సరాల్లో విపరీతమైన ఆదరణ పెరిగింది. నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్రైబర్స్ ఎంత మందో తెలుసా? ఇండియాలో ఓటీటీ కంటెంట్ కి గడచిన మూడు నాలుగు సంవత్సరాల్లో విపరీతమైన ఆదరణ పెరిగింది. అయితే హాలీవుడ్ ప్రేక్షకులు అంతకు ముందు నుంచే ఓటీటీ కంటెంట్ ను చూస్తూ ఉన్నారు. నెట్ ఫ్లిక్స్ ద్వారా గతంలో హాలీవుడ్ కంటెంట్ మాత్రమే చూసే వీలు ఉండేది. కానీ ఇప్పుడు స్థానిక భాషల కంటెంట్ కూడా అందుబాటులో ఉంది. నెట్ ఫ్లిక్స్ కు ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక సబ్స్క్రైబర్స్ ఉన్నారు. ఎన్నో ఓటీటీలు ఉన్నా కూడా నెట్ ఫ్లిక్స్ తర్వాతే అన్నీ కూడా అన్నట్లుగా అందులో కంటెంట్ ఉంటుంది అనడంలో సందేహం లేదు. అందుకు తగ్గట్లుగానే వరుసగా సినిమాలను సదరు ఓటీటీ ఇస్తూ ఉంది. 2023 లెక్కల ప్రకారం నెట్ ఫ్లిక్స్‌కు ప్రపంచ వ్యాప్తంగా 260 మిలియన్‌ల సబ్ స్క్రైబర్స్ ఉన్నట్లుగా మీడియా సంస్థలు ధృవీకరించాయి. అంటే 26 కోట్ల మంది ప్రపంచంలో నెట్ ఫ్లిక్స్ ఖాతాను కలిగి ఉన్నారు. ఇంత భారీ మొత్తంలో మరే ఓటీటీ కి కూడా ఖాతాదారులు లేరు అనేది కన్ఫర్మ్. ఈ మధ్య కాలంలో ఇండియాలో కూడా నెట్ ఫ్లిక్స్ సందడి చేస్తోంది. తెలుగు, తమిళ ఇతర భాషల కంటెంట్ ను కూడా నెట్ ఫ్లిక్స్ ఈ మధ్య కాలంలో ఎక్కువగా ఇస్తుంది. దాంతో ఇండియాలో అత్యధికంగా నెట్ ఫ్లిక్స్ ఖాతాదారులు అవుతున్నారు. ఇండియాలో ఉన్న టాప్ ఓటీటీల్లో అత్యధిక ఫీజు వసూళ్లు చేసే ఓటీటీగా నెట్ ఫ్లిక్స్ ఉంది. అయినా కూడా అందులో ఉండే కంటెంట్ కారణంగా అత్యధిక సబ్ స్క్రైబర్స్ ఇండియాలో ఉన్నట్లుగా కొందరు విశ్లేషిస్తున్నారు. రాబోయే రోజుల్లో నెట్ ఫ్లిక్స్ కి మరింత మంది ఖాతాదారులు అయ్యే అవకాశం ఉంది.

### టాప్ 10 లో అయిదు మనవే

ఇండియాలో అత్యధికంగా ప్రైమ్‌తో పాటు నెట్ ఫ్లిక్స్‌ను చూస్తున్నట్లుగా మీడియా వర్గాల అంచనా. నెట్‌ఫ్లిక్స్ టాప్ 10 లో అయిదు మనవే ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ లో బాలీవుడ్ సినిమాలతో పాటు సౌత్ సినిమాలు తెగ సందడి చేస్తున్నాయి. ఇండియాలో భారీ మొత్తంలో సబ్ స్క్రైబర్స్ ఉన్న నెట్ ఫ్లిక్స్ లో ఇండియన్ కంటెంట్ తో పాటు హాలీవుడ్ ఇతర దేశాల భాషల కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇండియాలో అత్యధికంగా ప్రైమ్ తో పాటు నెట్ ఫ్లిక్స్ ను చూస్తున్నట్లుగా మీడియా వర్గాల అంచనా. ఈ మధ్య కాలంలో వరుసగా పెద్ద సినిమాలను హిట్ సినిమాలను నెట్ ఫ్లిక్స్ కొనుగోలు చేసి స్ట్రీమింగ్ చేస్తున్న విషయం తెల్సిందే. ఇండియా వ్యాప్తంగా ట్రెండ్డింగ్ లో ఉన్న సినిమాల జాబితాను నెట్ ఫ్లిక్స్ విడుదల చేసింది. టాప్ 10 ట్రెండ్ లో మన సౌత్ సినిమాలు అయిదు ఉండటం విశేషం. అందులో కూడా మన తెలుగు సినిమాలు సలార్ మరియు హాయ్ నాన్న సినిమాలు నాలుగు స్థానాలను ఆక్రమించాయి. హాయ్ నాన్న తెలుగు మరియు హిందీ వర్షన్ ట్రెండ్డింగ్ అవుతోంది. ఇక సలార్ తెలుగు మరియు తమిళ వర్షన్ లు ట్రెండ్ అవుతున్నాయి. నెం.1 స్థానంలో సలార్ తెలుగు వర్షన్ ఉంది. అయిదవ స్థానంలో సలార్ తమిళ వర్షన్ నిలిచింది. మూడు మరియు ఆరు స్థానాల్లో హాయ్ నాన్న ఉంది. రెండో స్థానంలో లిఫ్ట్ అనే సినిమా ఉంది. ఇక కేరళలో జరిగిన సంఘటన ఆధారంగా రూపొందిన కర్రీ అండ్ సైనైడ్ డాక్యుమెంటరీ కూడా టాప్ లో ఉంది. 9వ స్థానంలో ఈ డాక్యుమెంటరీ ఉంది. ఎమోషనల్ లవ్ మొత్తానికి నెట్ ఫ్లిక్స్ లో సౌత్ ఇండియన్ కంటెంట్ ఆధిపత్యం కనబర్చుతోంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా రూపొందిన సలార్ మరియు హాయ్ నాన్న సినిమాలు నెట్ ఫ్లిక్స్ లో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటున్నాయి.

### సినిమాలతో కాదు రిలీజ్ కొట్లాట్ మొదలయింది

సంక్రాంతి సినిమాల ఫైట్ సామరస్యపూర్వకంగానే ముగిసింది కదా అనుకుంటున్న ప్రొడ్యూసర్ కౌన్సిల్ కి అసలు కథ ముందుంది అనిపిస్తుంది. ఏప్రిల్ 5 నుంచి ఆగష్టు 15 వరకు టాలీవుడ్ సినిమాల రిలీజ్ ల కన్ ఫ్యూజన్ కొనసాగుతుంది. ముందుగా యంగ్ టైగర్ ఎన్.టి.ఆర్ దేవర మొదటి పార్ట్ ఏప్రిల్ 5న రిలీజ్ అనుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో సినిమా అనుకున్న డేట్ కు తీసుకు రావాలని ప్లాన్ చేశారు. కానీ సినిమా ఆ డేట్ న రావడం కష్టమని తెలుస్తుంది. ఎన్.టి.ఆర్ సైడ్ ఇవ్వడం దాదాపు కన్ ఫర్మ్ కాబట్టే ఫ్యామిలీ స్టార్ ని ఆ రోజున రిలీజ్ ప్లాన్ చేస్తున్నాడు దిల్ రాజు.

ఇక మరోపక్క మే 9న కల్కి రిలీజ్ అని అనౌన్స్ చేశారు. వైజయంతి బ్యానర్ ప్రెస్టీజియస్ గా తెరకెక్కిస్తున్న సినిమా అది. నాగ్ అశ్విన్ ఈ సినిమాను కూడా రెండు భాగాలుగా తీస్తున్నాడని తెలుస్తుంది. మే 9కి తెచ్చే ప్రయత్నాలు గట్టిగా జరుగుతున్నా ఆ రోజు మిస్సైతే కల్కి రిలీజ్ ఎప్పుడన్నది చెప్పడం కష్టం.

జూన్, జూలై స్టార్ సినిమాల సందడి అంతగా ఉండదు. ఆ రెండు నెలలు చిన్న సినిమాలు పండుగ చేసుకోవచ్చు. ఇక ఆగష్టులో అసలు సమరం ఉంటుంది. ఆగష్టు 15న పుష్ప 2 రిలీజ్ లాక్ చేశారు. రిలీజ్ ఇంకా 200 డేస్ అంటూ పుష్ప యూనిట్ ప్రకటించింది. పుష్ప 2 రావడం ఆగితే నాని సరిపోదా శనివారం వచ్చేందుకు రెడీ అయ్యాడు.

దేవర ఏప్రిల్ 5న మిస్సైతే ఆగష్టు 15న రిలీజ్ చేయాలని చూస్తున్నారట. పుష్ప 2 ఆగష్టు 15న వస్తే దేవర రావడం కష్టమే. సినిమాలు సెట్స్ మీద ఉన్నప్పుడే రిలీజ్ డేట్ లు ప్రకటించి తీరా ఆ టైం వచ్చేసరికి వాయిదా వేస్తున్నారు. ఆల్రెడీ ఆ డేట్ న రిలీజ్ అనుకున్న సినిమాలు మళ్లీ పెద్దల దగ్గర పంచాయితీకి దిగుతున్నారు. ప్రస్తుతం స్టార్స్ అంతా కూడా సినిమాలతో కాదు రిలీజ్ డేట్స్ తో కొట్లాట మొదలు పెట్టారని చెప్పొచ్చు.

దేవర, పుష్ప 2 తోనే ఈ ఫైట్ ముగిసేలా లేదు. ఈ ఇయర్ సెకండ్ హాఫ్ లో వస్తున్న సినిమాల మధ్య కూడా ఇదే రేంజ్ ఫైట్ జరిగేలా ఉంది. పండుగ సీజన్ అయితే స్టార్స్ మధ్య పోటీ ఓకే కానీ ఒకటి రెండు రోజుల హాలీడే ఉంటే ఒకే రోజు స్టార్ సినిమాలు వస్తే మాత్రం ఆ సినిమాల మీద ఎఫెక్ట్ పడే అవకాశం ఉంటుంది.



# షావుకారు




విజయా వారి నుడి వచ్చిన అద్భుతమైన ఒక సినిమా షావుకారు. ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో 7 ఏప్రిల్ 1950న విడుదలైన దీనిని నాగిరెడ్డి గారు నిర్మించారు. ఈ చిత్రానికి సంగీతం ఘంటశాల.

తారాగణం షావుకారు జానకి, నందమూరి తారక రామారావు, గోవిందరాజులు సుబ్బారావు, ఎస్.వి.రంగారావు, శాంతకు మారి, పద్మనాభం, వల్లభజోస్యుల శివరాం, వంగర.

## చిత్రకథ...

వడ్డీ వ్యాపారం చేసుకునే చెంగయ్య (గోవిందరాజుల సుబ్బారావు), రామయ్య (శ్రీవాత్సవ) బావా బావమరుదులు. ఇరుగుపొరుగులో ఉంటారు. రామయ్య కూతురు సుబ్బులు అంటే చెంగయ్యకు ఇష్టం. ఆమెను కొడుకు సత్యం (యన్.టి.రామారావు) ద్వారా కోడలిగా చేసుకోవాలనేది ఆయన ఆశ. . చెంగయ్య దగ్గర పనిచేసే రౌడీ సున్నం రంగడు (యస్.వి.రంగారావు) బాకీలు వసూలుచేసి పెడుతుంటాడు. ఈ రెండు కుటుంబాల మధ్యా ఆప్యాయతలు వెల్లివిరిసేవి. చెంగయ్య తండ్రి హయాము లో ఒక ధర్మ సత్రం కట్టించారు. అందులో బీదాబిక్కీ జనంవుంటుంటారు. బంగారయ్య అనే వ్యాపారి తన పెద్దకొడుకు వరాలు(రేలంగి)సత్రంలో ఒక పక్క కొట్టు పెట్టుకుంటాడని, సత్రంలో వుండే వాళ్ళూ ఉండవచ్చుని, అవసరమైతే అద్దె కూడా ఇస్తామని చెబుతాడు. రంగడు, పంతులు మాటల మీద చెంగయ్య మౌనంగా అంగీకరిస్తాడు. ఐతే కొట్టు పెట్టిన తొలిరోజే బంగారయ్య కొడుకులు అక్కడ ఉన్న జనాలను వెళ్లగొడతారు. గుడ్డి తాత సామాను కూడా గిరాటు వెయ్యడం చూసిన గ్రామస్తులు కొట్టులో సామాను బయట పారవేస్తారు. బంగారయ్య కొడుకులతో చెంగయ్య దగ్గరకు వచ్చి గ్రామస్తులు చెంగయ్యను అవమానించారని చెబుతాడు.


'షావుకారు'లో వల్లం నరసింహారావు, కోడూరి అచ్చయ్య, యన్.టి.రామారావు, వి.మధుసూదనరావు




పోలీసు పంచాయతీలో చంగయ్యకు ధర్మసత్రం పట్ల ఉన్న హక్కుగురించి పంతులు(వంగర), రామయ్య సాక్షమిస్తారు. రామయ్య చెంగయ్యకు సత్రాన్ని అద్దెకు ఇచ్చే హక్కు లేదని చెప్పడంతో చెంగయ్య కోపగిస్తాడు. రెండు ఇళ్ళకు మధ్య ఉన్న తలువు మూసేపిస్తాడు. సత్యం తండ్రి ని విడిచి పట్నం వెళ్ళి పోతాడు. రంగడి మాటలతో చెంగయ్య కోపం పెరుగుతుంది. తనకు రావలసిన బాకీ కోసం రామయ్య పైవత్తిడి తెచ్చాడు. నారాయణ కొంచెం దుడుకు మనిషి. నారాయణ భార్య నగలు అమ్మి తీర్చబోతే అంతకు ముందు రామయ్య కొంత బాకీ తీర్చగా దానికి నోటుమీద చెల్లువేయలేదు. ఆ విషయాన్ని దాచిపెట్టి పూర్తిగా చెల్లించమంటాడు చెంగయ్య. రాతవ్రేళ రంగడు నారాయణ పంటను తగులబెట్టబోతే నారాయణ కొడతాడు. చెంగయ్య దగ్గరకు వచ్చి నారాయణ చెంగయ్య ను దూషిస్తుంటె ఉప్పు తిన్న వాడిగా అడ్డుకున్నానని అందుకు నారాయణ తనను కొట్టాడని చెబుతాడు. చెంగయ్య తప్పుడు కేసు పెట్టిస్తాడు. చెంగయ్య దగ్గరకు వచ్చి తన అన్నను క్షమించమంటుంది జానకి. చెంగయ్య అంతా తనచేతులనుండి దాటిపోయిందని చెబుతాడు. నారాయణ జైలుపాలౌతాడు.



పట్నంలో కొడుకును చూడడానికి వెళ్ళిన చెంగయ్య, తన కొడుకు సత్యం జైల్లో వుండడాన్ని తెలుసుకుంటాడు. నిజానికి సత్యంకూడా చేయని నేరానికి స్నేహి తుని కుట్రవల్ల జైలు పాలవుతాడు. అప్పీలు కోసం దరఖాస్తు పై సంతకం పెట్టమంటే సత్యం తిరస్కరిస్తాడు.తన ప్రమేయంతో కొన్ని, తన ఉదాసీనతతో కొన్ని, తనకు తెలియకుండా జరిగిన సంఘటనలు కొన్ని ఈ స్థితి కల్పించాయని చెంగయ్యకు అర్థమౌతూ ఉంది. రంగడు తనపెరు చెప్పి అప్పులు తిసుకుంటు న్నట్టు తెలుస్తుంది. వాడిని తన బాకీలు వసూలు చేయవద్దని చెబుతాడు. రంగడు తామిద్దరు కలిసి చాలా పనులు చేసామని అవి గుర్తుంచుకోమని చెబుతాడు. ఐతే ఇష్టం వచ్చినట్టు చేసుకోమని చెంగయ్య చెబుతాడు. స్వతహా గానే అంతర్ముఖుడు, ముభావి ఐన చెంగయ్య మరింత ఒంటరి ఐపోయాడు. గత దీపావళి నుండి ఈ దీపావళి వరకు జరిగి మార్పులు తెలుస్తున్నాయి. ఈలోగా చెంగయ్యకు ఎదురు తిరిగిన రంగడు చెంగయ్య ఇంటిని దోచుకో వాలని పథకం వేస్తాడు. పథకం గురించి కూపీ లాగిన చాకలి రామి(కనకం) సుబ్బులుకు చెబుతుంది. చెంగయ్య మావ మీద కోపంతో సుబ్బులు ఈ విషయం రహస్యంగాఉంచుతుంది. మనసు నెమ్మళించక వదినకు ఈ విషయం చెబుతుంది. శాంతమ్మ బుర్రకథ దగ్గరకు వెళ్ళిన మావగారికి ఈ సంగతి చెప్పడానికి వెళుతుంది. ఈ లోగా సుబ్బులు ఉండబట్టలేక గోడదూకి చెంగయ్యను నిద్రలేవుతుంది. అనుకోకుండా వచ్చిన సుబ్బుల్ని చూసి ప్రమాదాన్ని పట్టించుకోకుండా సంతోషపడి పోతాడు. సుబ్బులు రంగడి సంగతి చెప్పి బయటకు వెళ్ళిపోదామని బతిమాలుతుంది. సుబ్బులు ఎంతచెప్పినా చెంగయ్య బయటకు రాడు. రంగడు, దొంగలతోవచ్చి స్థంభానికి కట్టి హింసించినా ఇనపపెట్టె తాళాల ఆచూకీ చెప్పడు. సుబ్బుల్ని కూడా హింసించడం మొదలు పెట్టగానే తాళాలు ఎక్కడున్నది చెప్పేస్తాడు. పెట్టె తాళం తెరిచేసమయానికి రామయ్య గ్రామస్థులతొ వచ్చి రంగడిని, అతని బృాఎందాన్ని బంధిస్తారు. రామయ్య కుటుంబానికి ఎంతో అన్యాయం చేసినా వారు తనను రక్షించినందుకు చెంగయ్య పశ్చాత్తాపంతో కుమిలిపోతాడు. సత్యం, నారాయణ జైలునుంచి తిరిగి వస్తారు. సత్యంతో సుబ్బులుకు పెళ్ళి జరుగుతుంది.

## సినిమాలో కొన్ని విశేషాలు

చిత్ర మకుటం షావుకారు. ఆ పాత్ర చిత్రకథలో ప్రతి నాయకుడు వంటిది. మరొ వైపు నుండి చూస్తే చిత్రకథానాయకుడూ ఆయనే. విలన్గా అనిపిస్తూ భావోద్వేగాలను పండిచేపాత్ర. దర్శకుడికి ఈ పాత్రపై మక్కువ వలన దానిని నమ్మకాల మద్య, అనుభందాల మద్య ఉండే విషయాలను చూపిస్తూ, మాట పట్టింపులను బట్టి మనుషులు మనస్తత్వాలు ఎలా మార్చుకొంటారో చూపించారు.

చక్రపాణి రూపొందించిన ఈ పాత్ర సాధారణ చిత్రాలలోని విలన్ పాత్రలకు ఎంతో భిన్నమైనది.మనుషులకు, పెద్దకుటుంబాలలో వ్యక్తులకు సహజమైన భావోద్వేగాలు ఈ పాత్రలో కనిపిస్తాయి.

చెంగయ్య లో పశ్ఛాత్తాపంకూడా ఒక్కసారిగా జతరిగింది కాదు. పాత్రలోని అంతరంగకల్లోలం చిత్రపొడుగూతా అవగతమౌతూనే ఉంది.అర్ధ రాత్ర సుబ్బుల్ని గుమ్మంలో చూసిన చెంగయ్య స్పందన తెలియజెస్తుంది. తను చేస్తున్నది మంచో చెడో తెలుసుకోలేని అవివేకి కాదు చెంగయ్య పాత్ర. నిజాన్ని ఒప్పుకోవడంలో అడ్డువచ్చే అభిజాత్యం అతనిలో ఎక్కువ. నీచెంగయ్య మావ ఎవరినమాటా వినడే అంటాడు సుబ్బులుతో.

## పాటలు

1.ఇంతేనన్నా నిజమింతేనన్నా గుట్టురెరిగిన గురురాయలు మాధవపెద్ది సత్యం
2.ఏమనెనే చిన్నారి ఏమనెనే వన్నెల సిగవువ్వా కనుసన్నలలో ఘంటసాల
3.తెలుపవేలనే చిలుకా పలుకవేలనే బదులు రావు బాలసరస్వతీ దేవి, ఘంటసాల
4.తెలుపవేలనే చిలుకా పలుకవేలనే బదులు పలుకవేలనే రావు బాలసరస్వతీ దేవి
5.దీపావళి దీపావళి ఇంటింట ఆనంద దీపావళి మాయింట- రావు బాలసరస్వతీ దేవి
6.దీపావళి దీపావళి ఇంటింట ఆనంద రావు బాలసరస్వతీ దేవి, శాంతకుమారి బృాఎందం
7.పలుకరాదటే చిలుకా సముఖములో రాయభారమెందులకే ఘంటసాల
8.భాగవత పఠనం ఎం. ఎస్. రామారావు
9.బలే దొరలకు దొరకని సొగసు అనువుగ దొరుకును రంగయ్య టి. కనకం
10.మారిపోవురా కాలము మారుట దానికి సహజమురా మాధవపెద్ది సత్యం
11.వలవుల వలరాజా తామసమిక చాలురా విరిశరములకిక జిక్కి, పిఠావురం
12.విరహవ్యధ మరచుకథ తెలుపవే ఓ జాబిలి పిఠావురం, జిక్కి
13.శ్రీలుచెలంగే భారతభూమిన (హరికథ) ఘంటసాల (మోపర్రు దాసు వ్యాఖ్యాంతో)

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# సమంతకు కొత్తగా ఆ సమస్య కూడానా?




సమంత కెరీర్ జెట్ స్పీడ్ తో సాగిపోతున్న సంగతి తెలిసిందే. ఎక్కడ కాలు పెట్టినా అక్కడ సక్సెస్ అన్నట్లే సాగిపోతుంది. ప్రస్తుతం అమ్మడు విశ్రాంతిలో ఉంది. తిరిగొచ్చిన తర్వాత బాలీవుడ్ ని ఏలే దిశగా అడుగులు వేయబోతుంది. ఇప్పటికే ఓ ప్రణాళిక వేసుకుని ముందకెళ్తుంది. బాలీవుడ్ లో తన పరిచయాలన్నింటిని సద్వినియోగం చేసుకుంటుంది. ఇలా కెరీర్ పరంగా సమంతకి ఎలాంటి ఇబ్బంది లేదు. ఆలస్యమైనా సక్సెస్ దిశగానే అడుగులు పడతాయని ధీమా ఉంది.

కానీ వ్యక్తిగత జీవితంలో అనారోగ్య సమస్యలు మాత్రం అంతే వెంటాడుతున్నాయి. మయోసైటిస్ కారణంగా ఎంతంగా ఇబ్బంది పడిందో తెలిసిందే. ఇప్పుడు విరామం తీసుకోవడానికి కారణం కూడా ఆ వ్యాధి కారణం. చికిత్స లో భాగంగా విరామం అవసరమ్వడంతో రెస్ట్ ఇచ్చింది. లేకపోతే ఈ గ్యాప్ లో మరికొన్నిసినిమాలు పూర్తిచేసేది.



ఈ నేపథ్యంలో తాజాగా సమంతకు మరో అరుదైన సమస్య ఉందన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

సమంతకి వూలు అంటే ఎలర్జీ అట. ఆ వాసన అస్సలు పడదంట. వూలతో ఎక్కువ సమయం గడపలేను అంటోంది. ఇదేమి పెద్ద సమస్య కాదు. చాలా మందికి వూల స్మెల్ పడదు. వాటికి దూరంగా ఉంటే సరిపోతుంది. అందుకేనేమో సమంత ఇంతవరకూ ఏ సినిమాలోనూ నేచురల్ వువ్వులు పెట్టుకుని నటించలేదేమో. షూట్ లో అవసరం అనుకుంటే ప్లాస్టిక్ వువ్వులు వినియోగించి ఉంటారు.

ఈ విషయం తెలియక ఇంత కాలం సమంత ఒరిజినల్ వువ్వులతో అమ్మడు అలంకరించుకు ని నటిందనుకున్నారే. సమంత చివరిగా 'ఖుషీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ సినిమా డివైడ్ టాక్ తో ఆడింది. విరామంలో ఉన్న బ్యూటీ కంబ్యాక్ ఎప్పుడైనా అవ్వడానికి అవకాశం ఉంది. విదేశాల్లో ఉన్న సమంతకి ఇండియాలో ఉన్న మేనేజర్లు ఎప్పటికప్పుడు అప్ డేట్స్ అందిస్తు న్నారు.

## సామ్ బ్యాక్ టు వర్క్ లెట్స్ గో...

ఏ మాయ చేశావేతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన సమంత.. టాప్ హీరోయిన్ గా దూసుకుపోతోంది. తెలుగులోనే కాకుండా దేశవ్యాప్తంగా అన్ని భాషల్లోనూ ఈమెకు ఫ్యాన్స్ ఉన్నారు. ఫ్యామిలీ మాన్ వెబ్ సిరీస్ ద్వారా హిందీలో కూడా అభిమానులను సంపాదించుకుంది. వరుస సినిమాలతో బిజీగా ఉండే సమంత.. ఈమధ్య తన ఆరోగ్య సమస్యల వల్ల చాలా రోజులు సినిమాలకు గ్యాప్ ఇవ్వాల్సి వచ్చింది. మయోసైటిస్ కారణంగా ఏడాదిపాటు కెరీర్ కు లాంగ్ బ్రేక్ తీసుకున్న సమంత.. లేటెస్ట్ గా తన అభిమానులకు గుడ్ న్యూస్ వినిపించింది. త్వరలోనే బాలీవుడ్ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమైంది. సిటాడెల్ వెబ్ సిరీస్ డబ్బింగ్ మొదలుపెట్టింది. స్టూడియోలో తన పాత్రకు డబ్బింగ్ చెబుతున్న ఫొటోలను ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. హిందీ సిరీస్ రషెస్ చూశానని, చాలా బాగా వచ్చాయంటూ ఓ పోస్ట్ పెట్టింది. వరుణ్ ధావన్, డైరెక్టర్స్ రాజ్డీకేలతో కలిసి దిగిన ఫొటోను కూడా షేర్ చేసింది. ఆమె పోస్ట్ చేసిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమంత రీఎంట్రతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. సిరీస్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఫ్యామిలీ మ్యాన్ 2లో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో అదరగొట్టిన సమంత.. సిటాడెల్ కోసం ప్రత్యేకంగా సిద్ధమైంది. మార్షల్ ఆర్ట్స్లో కూడా శిక్షణ తీసుకుంది. ముఖ్యంగా వరుణ్, సామ్ కలిసి చేసే యాక్షన్ సన్నివేశాలు అలరిస్తాయని టాక్. 1990ల నేపథ్యంలో ఈ సిరీస్ సాగుతోందని తెలుస్తోంది. ఎలాంటి డూప్ లేకుండా ఆమెనే స్వయంగా యాక్షన్ సీక్వెన్సు్లు పూర్తి చేసిందట. ఇక హాలీవుడ్ లో ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలో నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ ఆధారంగా ఈ ఇండియన్ సిరీస్ తెరకెక్కుతోంది. చాలా రోజుల క్రితమే సిటాడెల్ షూటింగ్ పూర్తయింది. తాజాగా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ కూడా కంప్లీట్ అయ్యాయి. ఇక డబ్బింగ్ పూర్తి చేసి ఏప్రిల్ లేదా మే నెలలో ఈ సిరీస్ ను రిలీజ్ చేయాలనే ఆలోచ న లో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా ఓటీటీ ఆడి యెన్స్ ముందుకు రాబో తోంది.



సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024

# అందరి చూపు ఆగస్టు15పైనే కానీ..ఆయన సైడిస్తాడా?

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న పాన్ ఇండియా చిత్రం 'పుష్ప-2'ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎట్టి పరిస్థితుల్లో ఆ తేదికి వచ్చేస్తామని గట్టిగానే చెబుతున్నారు. అంతకు మించి ఆలస్యం చేయడం తగదని భావిస్తోన్న టీమ్ ఆతేదికి వచ్చేలాగే షూట్ సహా పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేస్తుంది. ఈ సినిమాపై పాన్ ఇండియా వైడ్ ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. అందులోనూ హిందీ బెల్ట్ లో చిత్రాన్ని భారీ ఎత్తున రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. మొదటి భాగం భారీ వసూళ్లలో అత్యధిక షేర్ అక్కడి నుంచే ఉండటంతో అక్కడ మార్కెట్ ని ఏ మాత్రం మిస్ చేయదలు చుకోలేదు. 1000 కోట్ల వసూళ్లు పుష్ప -2 కి సాధ్యమే అన్నది ట్రేడ్ సైతం అంచనా వేస్తుంది. పైగా ఆగస్టు 15కి వస్తే కొన్ని సెలవులు కూడా కలిసొస్తున్నాయి. అందుకే పుష్ప-2 రిలీజ్ని ఆ తేదికి ప్లాన్ చేసుకున్నారు. అయితే ఒకవేళ పుష్పరాజ్ గనుక సైడ్ ఇస్తే ఆ తేదీకి తెలుగు సహా చాలా సినిమాలు రిలీజ్ రేసులో కనిపి స్తున్నాయి. 'పుష్ప -2' ఆగస్టు నుంచి మరో నెలకి వాయిదా పడితే గనుక ఆరడజను సినిమాలు క్యూలో ఉన్నాయి. 'దేవర'..'సరిపోదా శనివారం'..'ఇండియన్-2'..'కంగువా'..'వెట్టైయాన్' లాంటి సినిమాలు రిలీజ్ రేసులోకి ప్లాన్ చేసుకుంటున్నాయి. ఇప్పటికే రోహిత్ శెట్టి కాప్ యూనివర్స్ నుంచి 'సింగం ఎగైన్' ఆగస్టు 15న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. హిందీ మార్కెట్ టార్గెట్ గా రిలీజ్ అవుతున్న చిత్రమది. కాబట్టి 'పుష్ప-2'తో వాళ్లకేం ఇబ్బంది లేదు. థియేటర్ల పరంగా ఇబ్బంది ఉండదు. కాబట్టి సింహం సింగిల్ గా వచ్చినా సమస్యేం లేదు. మిగతా సినిమాలే పుష-2 వాయితే పడితే బాగుండు.. ఆతేదికి బొమ్మ మేము వేసుకుంటాం? అన్న ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ సైడ్ ఇవ్వడం అంత ఈజీగా జరిగే పని కాదు. మరి ఏం జరుగుతుందో చూడాలి.




# దిల్‌రాజు ఇంట పెళ్లి..స్పెషల్ ఇన్విటేషన్



టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు ఇంట పెళ్లి బాజాలు మోగనున్న విషయం తెలిసిందే. దిల్ రాజు సోదరుడి కొడుకు హీరో ఆశిష్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నాడు. ఇక అందుకు సంబంధించి కుటుంబ సభ్యులు పెళ్లి పనులను మొదలు పెట్టేసారు. గత ఏడాది నవంబర్లో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆశిష్ ఎంగేజ్మెంట్ గ్రాండ్ గా జరిగింది. ఆంధ్రప్రదేశ్ కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కూతురు అయిన అద్విత రెడ్డిని ఆశిష్ పెళ్లి చేసుకోబోతున్నాడు. ఎంగేజ్మెంట్ చాలా సింపుల్ గా చేసుకున్న ఈ జంట పెళ్లి మాత్రం ఎంతో గ్రాండ్ గా చేసుకోబోతున్నరు. ఈ క్రమంలోనే దిల్ రాజు వారసుడి పెళ్లి కావడంతో ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులు అందరిని ఈ పెళ్లికి ఆహ్వానిస్తున్నారు. ఇక తన సోదరుడి కొడుకు పెళ్లి బాధ్యతలను దిల్ రాజు స్వయంగా దగ్గరుండి మరి చూసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులను ఒక్కొక్కరిగా కలిసి ఆహ్వాన పత్రికను అందిస్తూ వస్తున్నారు. ఇటీవలే మెగాస్టార్ చిరంజీవికి మొదటి పెళ్లి పత్రికను అందజేసిన దిల్ రాజు తాజాగా జూనియర్ ఎన్టీఆర్ ని కలిసారు. ఈ సందర్భంగా పెళ్లి శుభలేఖను దిల్ రాజు, శిరీష్ కలిసి ఎన్టీఆర్ కి అందజేశారు. ఇందుకు సంబంధించిన ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కాగా ఆశిష్, అద్విత రెడ్డి ల పెళ్లి ఫిబ్రవరి 14న జైపూర్ లో ఘనంగా జరగనున్నట్లు తెలుస్తోంది. ఇక ఆశిష్ సినిమాల విషయానికొస్తే.. దిల్ రాజు వారసుడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఆశిష్.. 'రౌడీ బాయ్స్' సినిమాతో హీరోగా మారాడు. ఈ సినిమాలో తన స్టైల్, ఆటిట్యూడ్, యాక్టింగ్ తో ఆకట్టుకున్నాడు. ఇక ప్రస్తుతం 'సెల్ఫిష్' అనే సినిమా చేస్తున్నాడు. సుకుమార్ శిష్యుడు కాశి ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో 'లవ్ టుడే' ఫేమ్ ఇవానా హీరోయిన్గా నటిస్తోంది. సుకుమార్ రైటింగ్స్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ పూర్తి పూర్తిచేసుకుని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇక ఆశిష్ మూడో సినిమా అరుణ్ అనే డెబ్యూ డైరెక్టర్ తో ఉండబోతోంది.

# త్రివిక్రమ్.. ఆ మల్టీస్టారర్ దారిలోకొచ్చేలా..



అయితే టాలీవుడ్ వర్గాల్లో మాత్రం వెంకటేష్- నాని మల్టీస్టారర్ పై ఎప్పటి నుంచో రూమర్లు వినిపిస్తున్నాయి.సంక్రాంతికి సైంధవ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు విక్టరీ వెంకటేష్. ఎన్నో అంచనాల మధ్య రిలీజైన ఈ మూవీ.. మిక్స్ డ్ టాక్ సంపాదించుకుంది. ఆ సినిమా ప్రమోషన్లలో భాగంగా.. త్రివిక్రమ్ డైరెక్షన్ లో నానితో మల్టీస్టారర్ మూవీ నిజమేనా అని ప్రశ్నించగా.. వెంకీ మామ ఫన్నీగా స్పందించిన విషయం తెలిసిందే. 'బాబూ ఇప్పుడు ఎవరో ఒకరు త్రివిక్రమ్ కు కాల్ చేసి అడగండి' అంటూ నవ్వుతూ సమాధానం ఇచ్చారు

అయితే టాలీవుడ్ వర్గాల్లో మాత్రం వెంకటేష్- నాని మల్టీస్టారర్ పై ఎప్పటి నుంచో రూమర్లు వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఆ రూమర్ ను ఓ ప్రముఖ నిర్మాత సీరియస్ గా తీసుకున్నారట. వెంకీ- నాని కాంబినేషన్ ను సెట్ చేసే పనిలో ఇప్పుడు ఉన్నారట. త్రివిక్రమ్ ఈ సినిమా డైరెక్ట్ చేసేలా ఆ నిర్మాత స్కెచ్ గీస్తున్నారట.

హాయ్ నాన్న తర్వాత నాని ప్రస్తుతం సరిపోదా శనివారం మూవీ పూర్తి చేస్తున్నారు. తన నెక్ట్స సినిమా శ్రీకాంత్ ఓదెలతో ఫిక్స్ చేసుకున్నారు. అయితే ఆ సినిమాకు 6 నెలలు టైం ఉన్న కారణంగా మరో మూవీ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఇక వెంకటేష్ సైంధవ్ సినిమా నిరాశపరచగా తన నెక్ట్స మూవీ కోసం ఎలాంటి ప్లాన్ చేయలేదు. దీంతో త్రివిక్రమ్ డైరెక్షన్ లో నాని- వెంకీ మల్టీస్టారర్ ను ప్లాన్ చేస్తున్నారట ఆ నిర్మాత.

ఈ సినిమాను త్రివిక్రమ్.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై కాకుండా బయట ప్రొడక్షన్ లో చేస్తారని తెలుస్తోంది. గుంటూరు కారం తర్వాత త్రివిక్రమ్ కాస్త గ్యాప్ తీసుకోవాలని అనుకుంటున్నారట. కానీ తన కొత్త ప్రాజెక్ట్ లను పక్కనపెట్టి వెంకీ- నాని మూవీని తెరకెక్కించాలని ఆ నిర్మాత త్రివిక్రమ్ ను పట్టుబడుతున్నారట.

త్రివిక్రమ్ గతంలో చేసుకున్న కమిట్మెంట్ల ప్రకారం.. అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ తో సినిమాలు చేయాల్సి ఉంది. కానీ ఈ మల్టీస్టారర్ వైపు త్రివిక్రమ్ మొగ్గు చూపించి స్టోరీ రెడీ చేస్తే.. త్వరలోనే ఈ మూవీ పట్టాలెక్కనుంది. త్రివిక్రమ్ కు కథ రాయడం పెద్ద కష్టమేమి కాదు. ఆయన ఎక్కువగా ఒకప్పటి నవలల ఆధారంగా సినిమాలు చేస్తుంటారు. గుంటూరు కారం మూవీని కూడా యద్దనపూడి సులోచనా రాణి రాసిన కీర్తి కెరటాలు నవల రిఫరెన్స్ తో తీసినట్టు తెలుస్తోంది. అయితే వెంకటేష్- నాని కోసం త్రివిక్రమ్ ఎలాంటి కథలో వస్తారన్నది ప్రస్తుతం ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది.

# తరుణ్ భాస్కర్ రెండు ప్లాన్ సినిమాలేంటి?



తరుణ్ భాస్కర్ సినిమా అంటే చాలు యూత్ ఆడియన్స్ లో విపరీతమైన అటెన్షన్ వచ్చేలా చేసుకున్నాడు. అతను డైరెక్ట్ చేసిన పెళ్లిచూపులు విజయ్ దేవరకొండ కెరీర్ ని సెట్ చేస్తే.. ఆ తర్వాత వచ్చిన ఈ నగరానికి ఏమైంది తో ఇండస్ట్రీకి మాస్ కా దాస్ ని ఇచ్చాడు. ఇక థర్డ్ అటెంప్ట్ గా చేసిన కీడా కోలా సినిమా ప్రేక్షకులను మెప్పించింది. తరుణ్ భాస్కర్ సినిమా అంటే చాలు థియేటర్కి వెళ్లి హాయిగా నవ్వుకో వచ్చని ఫిక్స్ అయ్యారు ఆడియన్స్.

అయితే డైరెక్టర్గా కన్నా తరుణ్ భాస్కర్ ఈమధ్య నటుడిగా ఎక్కువ సినిమాలు చేస్తున్నాడు. తనకు ఈ క్రేజ్ తెచ్చిన డైరెక్షన్ ని నెగ్లెక్ట్ చేస్తున్న తరుణ్ భాస్కర్ ఇక మీదట వరుస సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యాడు. ప్రస్తుతం తరుణ్ భాస్కర్ రెండు ప్లాన్స్ తో ఉన్నట్టు తెలుస్తుంది. అందులో ఒకటి వెంకటేష్తో సినిమా.. విక్టరీ వెంకటేష్ తో తరుణ్ భాస్కర్ సినిమా అని దాదావు మూడు నాలుగేళ్లుగా వార్తల్లో ఉంది. కానీ ఆ సినిమా ఇప్పటివరకు సెట్స్ మీదకు వెళ్లలేదు. రీసెంట్ గా వెంకటేష్ సినిమా తన వల్లే లేట్ అవుతుందని క్లారిటీ ఇచ్చాడు తరుణ్ భాస్కర్. సెకండ్ హాఫ్ తను సాటిస్ఫై అవ్వలేదనే ఆ సినిమా హోల్డ్ లో పెట్టినట్టు చెప్పుకొచ్చాడు. అయితే సైంధవ్ ఇచ్చిన షాక్ వల్ల వెంటనే ఒక హిట్ కొట్టేలా తరుణ్ భాస్కర్తో సినిమా చేయాలని అనుకుంటున్నారట వెంకటేష్. ఈ సినిమా అనౌన్స్ మెంట్ త్వరలోనే వస్తుందని టాక్. ఒకవేళ అది కుదరకపోతే తరుణ్ భాస్కర్ మరోసారి కొత్త వారితో మరో ఎంటర్టైనింగ్ సినిమా చేస్తారని తెలుస్తుంది. ఈ రెండు ప్లాన్స్ లో ఏదో ఒకటి త్వరలో ఫైనల్ చేస్తారని తెలుస్తుంది. తరుణ్ భాస్కర్తో వెంకటేష్ సినిమా అయితే ఆడియన్స్కు పండుగ అన్నట్టే. వెంకటేష్ మార్క్ ఎంటర్టైనర్ సినిమాతో తరుణ్ భాస్కర్ డైరెక్షన్ చేస్తే యూత్, క్లాస్, మాస్ ఇలా అందరు కనెక్ట్ అయిపోతారు. అది కుదరకపోతే తరుణ్ భాస్కర్ మళ్లీ తన టాలెంట్ తో మరో కొత్త టీం తో మెప్పించాల్సి ఉంటుంది. ఈ రెండు ప్రాజెక్టులలో ఏదైనా సరే తరుణ్ భాస్కర్ సినిమాలను ఇష్టపడే ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్కి మంచి ట్రీట్ అందుతుందని చెప్పొచ్చు.

# బోయపాటి పవర్ఫుల్ లైన్ హీరోలు ఎవరంటే?

మాస్ డైరెక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న బోయపాటి శ్రీను గత ఏడాది స్కంద మూవీతో డిజాస్టర్ ని తన ఖాతాలో వేసుకున్నారు. అఖండతో బ్లాక్ బస్టర్ అందుకున్న రామ్ పోతినేనికి మాత్రం స్కందతో ఫ్లాప్ ఇచ్చారు. ఒక ఫ్లాప్ పడినంత మాత్రాన బోయపాటి ఇమేజ్ కి ఎలాంటి డోకా లేదని చెప్పొచ్చు. అందుకే స్టార్ హీరోలు సైతం బోయపాటితో మూవీస్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే గీతా ఆర్ట్స లో మూవీ చేయడానికి ఇప్పటికే కమిట్ అయ్యారు. ఈ సినిమాని అల్లు అర్జున్ తో చేయనున్నట్లు తెలుస్తోంది. పుష్ప ది రూల్ తర్వాత అల్లు అర్జున్ బోయపాటి దర్శకత్వంలో మూవీ చేసే అవకాశం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీని తర్వాత బాలయ్యతో అఖండ సీక్వెల్ ఉంటుంది. ఈ సినిమాపై నందమూరి అభిమానులు చాలా ఎక్స్పెక్టేషన్స్ తో ఉన్నారు. తమిళ్ స్టార్ హీరో సూర్యకి బోయపాటి శ్రీను ఇప్పటికే ఒక మాస్ కమర్షియల్ కథని నేరేట్ చేసి ఒకే చేయించుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం సూర్య వరుసగా మూడు ప్రాజెక్ట్స చేస్తున్నాడు. వీటి తర్వాతబోయపాటికి కాల్ షీట్స్ ఇచ్చే ఛాన్స్ ఉంది. దానికి కనీసం రెండేళ్లు పట్టొచ్చు. ఈ లోపు అయితే అల్లు అర్జున్ తో లేదంటే బాలయ్యతో బోయపాటి మూవీ స్టార్ట్ చేసే అవకాశం ఉంది. నెక్ట్స బోయపాటి చేయబోయే సినిమాలన్నీ కూడా



పాన్ ఇండియా రేంజ్ లోనే తెరకెక్కనున్నాయి. బాలయ్యతో చేయబోయే అఖండ చిత్రాన్ని 14 రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ భారీ బడ్జెట్ తో నిర్మించబోతుందని తెలుస్తోంది. ఈ సినిమాలన్నీ బోయపాటి స్టైల్ హై వోల్టేజ్ అండ్ మాస్ యాక్షన్ కథలతోనే తెరకెక్కనున్నాయి. ఈ సినిమాలని బోయపాటి కరెక్ట్ గా ఎగ్జిక్యూట్ చేస్తే మాత్రం టాలీవుడ్ నుంచి నెక్ట్స పాన్ ఇండియా డైరెక్టర్ ఇమేజ్ ని అందుకుంటాడు. చిరు నన్ను తీర్చిదిద్దారన్న చరణ్ ఇప్పటికే రాజమౌళి, సుకుమార్, సందీప్ రెడ్డి వంగా పాన్ ఇండియా డైరెక్టర్స్ గా వారి బ్రాండ్ క్రియేట్ చేశారు. ఇక చందూ మొండేటి, ప్రశాంత్ వర్మ, కూడా అదే దిశలో సక్సెస్ లు అందుకొని ముందుకి వెళ్తున్నారు. బోయపాటి సినిమాలలో ఉండే హై వోల్టేజ్ కరెక్ట్ గా ఆడియన్స్ కి రీచ్ అయితే మాత్రం అతని రేంజ్ మారిపోతుంది.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024



# అల్లుస్నేహ ఫస్ట్ డంప్

టాలీవుడ్ స్టార్ హీరోల భార్యల్లో కొందరు మాత్రమే సోషల్ మీడియా లో యాక్టివ్‌గా ఉంటారు. మహేశ్ బాబు భార్య నమ్రత, రామ్ చరణ్ సతీమణి ఉపాసన, అల్లు అర్జున్ భార్య స్నేహా రెడ్డితో పాటు ఇంకొందరు రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను షేర్ చేస్తుంటారు. వారిలో అల్లు స్నేహకు ఇన్ స్టాలో 9 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్న సంగతి తెలిసిందే. తరచూ అల్లు అర్జున్, కొడుకు అయాన్, కూతురు అర్హ ఫొటోలను షేర్ చేస్తుంటారు స్నేహ. వారికి సంబంధించిన విషయాలను రెగ్యులర్‌గా పంచుకుంటూ ఉంటారు. ఇటీవల అల్లు స్నేహ తన పేరెంటింగ్ మంత్ర అంటూ ఓ వీడియో షేర్ చేశారు. అందులో ముఖ్యంగా 6 పాయింట్స్ చెప్పారు. అయితే స్నేహ రెడ్డి షేర్ చేసిన వీడియో ఇప్పటికీ వైరల్ గా ఉంది. తాజాగా అల్లు స్నేహ మరో ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. జనవరి డంప్ పేరుతో ఈ మంత్ లో తన స్పెషల్ పిక్స్‌ను షేర్ చేశారు. లవ్లీ పర్సన్స్ తో ఈ సంవత్సరం స్టార్ట్ చేసినట్లు తెలిపారు. న్యూ ఇయర్ పార్టీలో మెగా కోడళ్లు ఉపాసన, లావణ్య త్రిపాఠితో స్టైలిష్‌గా దిగిన పిక్‌ను షేర్ చేశారు. మరో పిక్‌లో కూతురు అర్హతో క్యూట్‌గా పోజు ఇచ్చారు. ఇటీవలే తిరుమల విజిట్ చేసిన చిత్రాన్ని కూడా పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే టాలీవుడ్ మోస్ట్ బ్యూటిఫుల్ కవుల్స్‌లో బన్నీ- స్నేహ జంట ఒకటి. వీరి పెళ్లి ఎప్పటికీ మరిచిపోలేనంతగా జరిగింది. 2011 మార్చి 6న వివాహ బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. చాలామంది సెలబ్రిటీల్లా అల్లు అర్జున్- స్నేహ జంటకు చిన్ననాటి పరిచయం లేదు. అమెరికాలో జరుగుతున్న ఒక శుభాకార్యానికి బన్నీ వెళ్లారు. స్నేహా రెడ్డి కూడా సరిగ్గా ఆ వేడుకకు వచ్చారు. ఆ సమయంలో ఒక స్నేహితుడు బన్నీకి స్నేహను పరిచయం చేశాడు. ఇక తొలిచూపులోనే స్నేహతో ప్రేమలో పడ్డారు బన్నీ. పెద్ద జాక్‌పాటే ఆ విషయాన్ని మాత్రం ఆమెకు చెప్పలేదు. ఆ శుభకార్యం తర్వాత మళ్లీ వాళ్లద్దరూ మాట్లాడుకుంది లేదు. కానీ బన్నీ మాత్రం స్నేహను మర్చిపోలేకపో యారు. ఆ తర్వాత కొన్నినెలలకు స్నేహకు ఒక మెసేజ్ చేశారు. అటు నుంచి కూడా స్పందన వచ్చింది. మళ్లీ ఒకసారి కలిసి మాట్లాడుకోవాలని అనుకున్నారు. అలా ఒకరి అభిప్రాయాలు ఒకరు అర్థం చేసుకునేందుకు పలుమార్లు కలిసి మాట్లాడుకుని ప్రేమించుకున్నారు. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు.

# విజయ్‌కాంత్ కుమారుడితో రాఘవలారెన్స్



కెప్టెన్ విజయ్ కాంత్ అంటే రాఘవ లారెన్స్ కి ఎంత ఇష్టమో తెలిసిందే. లారెన్స్ అభిమాన హీరో అతను. కెప్టెన్ మరణంతో లారెన్స్ ఎంతగా చలించిపోయాడో తెలిసిందే. ఇదే సమయంలో తనపై ఉన్న అభిమానంతో కెప్టెన్ కుమారుడు సినిమాలో సైతం నటించడానికి రెడీగా ఉన్నానని ప్రకటించాడు. విజయ్ కాంత్ చిత్ర పటానికి నివాళ్లు అర్పించడానికి లారెన్స్ ఇంటికెళ్లినప్పుడు కుమారుడిని తన చేతుల్లో పెడుతున్నాని ప్రేమలత అన్నారు.

ఆ సమయంలోనే లారెన్స్ ఈ మాట ఇచ్చాడు. అయితే ఇప్పుడా మాటను నిలబెట్టుకుంటున్నాడు. ప్రస్తుతం విజయ్ కాంత్ కుమారుడు షణ్ముగ పాండియన్ 'పడై తలైవాన్' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాలో లారెన్స్ గెస్ట్ రోల్స్ చేస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా కోసం ఆయన మూడు రోజులు కాల్షీట్లు కేటాయించాడుట. అలాగే సినిమా విడుదల సమయంలోనూ తనవంతుగా ప్రచార కార్యక్రమా ల్లోనూ పాల్గొంటానని ప్రామిస్ చేసాడుట.

ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందిస్తుండగా.. అన్బు అనే దర్శకుడు తెరకెక్కిస్తున్నాడు. ఈసి నిమాలో లారెన్స్ ఎంట్రీ కొత్త హంగు తోడైంది. సినిమా మార్కెట్ కి ఆయన ఎంట్రీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కెప్టెన్ కిది లారెన్స్ అందించే ఘనమైన నివాళి ఇది. మాట ఇచ్చి దాన్ని నిలబెట్టుకోవడం అంత ఈజీ కాదు. ఎంతో అభిమానం ఉంటే తప్ప మాట అన్నది ఇవ్వలేరు. కెప్టెన్ ని లారెన్స్ ఎంతగా ఆదరిస్తాడు? అనడానికి ఇదొక ఉదాహరణ.

ఇప్పుడా మాటను నిలబెట్టుకుని కెప్టెన్ కుటుంబ సభ్యుల మనసుల్లో చిర స్థాయిగా నిలిచిపోతున్నాడు. ప్రస్తుతం లారెన్స్ తన ప్రాజెక్ట్ ల్లో తాను బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత కాలంగా అతడికి సరైన విజయాలు పడటం లేదు. ఆ మధ్య 'చంద్రముఖి' సినిమాతో భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకొ చ్చినా నిరాశ తప్పలేదు. ప్రస్తుతా లారెన్స్ కూడా సక్సెస్ కోసం ఎదురు చూస్తున్నాడు. మరి కెప్టెన్ తనయుడి సినిమా తనకేమైనా కలిసొస్తుందా? అన్నది చూడాలి.

# వీళ్లంతా కల సాధించుకున్నవాళ్లే..

యువ నటుడు సుహాస్ లీడ్ రోల్‌లో దుశ్యంత్ కటికనేని దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా అంబాజీపేట మ్యారేజీ బ్యాండు. ఈ సినిమాను జిఏ 2 పిక్చర్స్, మహాయాన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ కలిసి నిర్మించారు. ఫిబ్రవరి 2న రిలీజ్ అవుతున్న ఈ సినిమా గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నేడు హైదరాబాద్ లో జరిగింది. అడివి శేష్ చీఫ్ గెస్ట్ గా వచ్చిన ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నటి గాయత్రి భార్గవి మాట్లాడుతూ.. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాలో నటించడం మాకు మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. నవరసాలు కలిగి ఉన్న సినిమా ఇది. ఆ గ్రామీణ వాతావరణంలో షూటింగ్ చేయడాన్ని ఎంజాయ్ చేశాం. ఇలాంటి మూవీలో అవకాశం ఇచ్చిన దర్శకుడు దుశ్యంత్, ప్రొడ్యూసర్ బన్నీ వాస్‌గారికి థ్యాంక్స్. ఈ సినిమాలో సుహాస్, శివాని, శరణ్య ఈ ముగ్గురు ఎంతో స్పెషల్ అని చెప్పాలి. అంబాజీపేట మ్యారేజి బ్యాండు థియేటర్స్‌లో చూడండి. మీరు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. అన్నారు ఎడిటర్ కొడాటి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకు పనిచేసిన వాళ్లంతా ఈ మూడేళ్లలో ఆత్మీయుల్లా మారిపోయాం. సినిమాలో ప్రతి ఒక్కరూ ఎంత బాగా పర్ఫార్మ్ చేశారంటే ఎడిటింగ్ లో ఒక్క సీన్ తీసేయడానికి కూడా మనసు రాలేదు. ఫిబ్రవరి 2న ఆడియెన్స్ కు ఒక సూపర్ హిట్ సినిమా ఇవ్వబోతున్నామన్నారు. లిరిసిస్ట్ కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. గీతా ఆర్ట్సులో ఇప్పటిదాకా అల వైకుంఠపురములో, వినరో భాగ్యము విష్ణు కథ, బేబి సినిమాలకు పాటలు రాశాను. ఇప్పుడు అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాకు లిరిక్స్ రాశాను. వాటిలాగే ఈ సినిమా కూడా సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నా. ఈ సినిమాలో సాహిత్యానికి విలువ ఉండే పాటలు రాసే అవకాశాన్ని నాకు అందించారు దర్శకుడు దుశ్యంత్. మంచి మ్యూజిక్ ఇచ్చిన శేఖర్ చంద్ర గారికి కంగ్రాట్స్. ఈ సినిమా సమాజంలో జరుగుతున్న కొన్ని ఘటనలకు అద్దం పట్టేలా ఉంటూ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు. దర్శకుడు కరుణ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు సినిమా రంగం గొప్ప టెక్నీషియన్స్ ను చూసింది. పాతాళభైరవి, శంకరాభరణం లాంటి గొప్ప సినిమాలను మన దర్శకులు తెరకెక్కించారు. కొంతకాలం తర్వాత తెలుగు సినిమా అంత గొప్ప సినిమాలు తెరకెక్కించలేకపోయిందనే అపవాదు తెచ్చుకుంది. మిగతా పరిశ్రమల్లోనూ కొత్త నీరు వస్తోంది. న్యూ టాలెంట్ చిత్ర పరిశ్రమను కంటెంట్ ఓరియెంటెడ్ గా ముందుకు తీసుకెళ్తున్నారు. తెలుగులో ఎస్‌కేఎన్, సాయి రాజేశ్, బన్నీ వాసు, ధీరజ్ అలాంటి ప్రయత్నం చేస్తున్నందుకు వారిని అభినందిస్తున్నా. బేబి లాంటి మూవీని కేవలం కంటెంట్ ఓరియెంటెడ్ గా తీసి వారు సూపర్ హిట్ అందుకున్నారు. ఈ సినిమా కూడా అలాంటి హిట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు. పెద్ద జాక్ పాటే దర్శకుడు అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా టైటిల్ యూనిక్ గా ఉంది. ట్రైలర్ చూశాను అంతే యూనిక్ గా అనిపించింది. ఇందులో హార్ట్ టచింగ్ లవ్ స్టోరితో పాటు మంచి ఎమోషన్స్ ఉన్నాయి. సుహాస్ మంచి యాక్టర్. నేను రాసే ప్రతి స్క్రిప్ట్ కు సుహాస్ పేరు ఆర్టిస్టుల లిస్టులో రాస్తా. మంచి కాస్ట్ అండ్ క్రూ ఈ సినిమాకు కుదిరారు. ప్రొడ్యూసర్స్ కు ఈ సినిమా పెద్ద హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు. యాక్టర్ నితిన్ మాట్లాడుతూ.. సినిమా షూటింగ్ చేస్తున్నన్ని రోజులు మా టీమ్ అందరికీ పాజిటివ్ ఎనర్జీ ఇచ్చిన సుహాస్ గారికి థ్యాంక్స్. పనిచేసిన టీమ్ అందరికీ అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అలాగే థియేటర్ లో చూసే ఆడియెన్స్ కు కూడా గుర్తుండిపోతుంది అన్నారు.















ఎర్రచీర

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



తేజస్వీ